# చిలుకపచ్చ సిల్కు చీర

అమ్మనబ్రోలు

శ్రీరస్తు చిరంజీవులైన మా అల్లుళ్లు వలూరి జనార్ధనరావును పుత్రపౌత్రాభివృద్ధిగా దీవించి వ్రాయునది తే॥ యిక్కడ అంతా క్షేమము. మీ క్షేమములు తరచుగా వ్రాయుచుండవలయును. మా అమ్మాయి చి॥ సౌ॥ జానకిని చూచి చాలా రోజులైనది. దానిని చూడవలెనని యిక్కడ అందరము ఉవ్విళ్ళూరుతున్నాము. గనుక సెలవు చూచుకుని నీవు దాన్ని యిచ్చట దింపిపోగలవని నమ్ముతున్నాను. ఏమో వ్రాశానను కోవద్దు. మీ అత్తగారు, మరదళ్లు మరీ మరీ వ్రాయమన్నారు. ఇక్కడ యావన్మంది కుశలము.

గ్రహించవలెను.

ఇట్లు

నుదురుపాటి శేషాచలం వ్రాలు.

నీవు కూడా వీలైతే నాలుగురోజులు ఆఫీసుకు సెలవు పెట్టి రావలెను. సు॥ శే॥

* * *

గుంటూరు

మామగారికి-నమస్కారాలు.

మీరు వ్రాసిన కార్డు చేరినది. మీ అమ్మాయికి చదివి వినిపించినాను. ప్రస్తుతం ఆఫీసు ఇన్‌స్పెక్షన్ జరుగుతున్నందువల్ల మాకు సెలవు దుర్లభం. అందువల్ల మీ అమ్మాయిని శ్రమ అనుకోక మీరే వచ్చి తీసుకుపోతే నాకేమాత్రం అభ్యంతరము లేదు. అత్తగారికి యీ సంగతి చెప్పవలెను. చి॥ పిల్లలు క్షేమముగా ఉన్నారని తలుస్తాను.

ఇట్లు,

వ॥ జనార్ధనరావు.

* * *

అమ్మనబ్రోలు

శ్రీరస్తు చిరంజీవులైన మా అల్లుళ్లు వల్లూరి జనార్ధనరావును పుత్రపౌత్రాభివృద్ధిగా దీవించి వ్రాయునది. తే॥ నీవు వ్రాసిన జాబు చేరినది. ఇచ్చట మీ అత్తగారికి ఒంట్లో బాగులేదు. పిల్లలే వంటపని చూస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులలో నేను గడపదాటి వచ్చుటకు వీలుపడేటట్లుగా లేదు—నేను బొత్తిగా పెద్దవాడినైపోయినాను. ఒక్కపూట ఎట్లాగో వీలుచేసుకుని చి॥ అమ్మాయిని తీసుకువచ్చి యిచ్చట దింపి పొమ్మని మరీమరీ కోరుతున్నాను. ఇచ్చట యావన్మంది క్షేమము. నీయొక్క, చి॥ జానకియొక్క క్షేమము తరచు తెలుపవలెను.

గ్రహించవలెను.

ఇట్లు,

నుదురుపాటి శేషాచలం వ్రాలు.

* * *

గుంటూరు

మామగారికి-నమస్కారములు.

మీరు కోరిన ప్రకారము రేపు రాత్రి ప్యాసింజరుకు నేను మీ అమ్మాయిని తీసుకుని వస్తున్నాను. కనుక తెలియపరుస్తున్నాను. అత్తగారి ఆరోగ్య పరిస్థితి ఎట్లా ఉన్నది?

ఇట్లు,

వి. జె. రావు.

* * *

అమ్మనబ్రోలు

పూజ్యులైన భర్తగారికి—జానకి అనేక నమస్కారములుచేసి వ్రాయునది ఏమనగా—

ఇచ్చట అంతా క్షేమము. అచ్చటి మీ క్షేమములు వ్రాయగోరుతాను. ఇక్కడ మా అమ్మకు కులాసా చిక్కినది. మొన్ననే పథ్యము పెట్టినాము. మీకు హోటలు భోజనము సరిపడదు. ఎట్లా తింటున్నారో అనే ఎల్లప్పుడూ ఆలోచిస్తున్నాను. పనిమనిషిని ఒక కంట కనిపెట్టి ఉండండి - ఏ వస్తువు కనబడ్డా బతకనివ్వదు. దొడ్లో పూస్తున్న సన్నజాజిపూలు, గన్నేరుపూలు పక్కింటి సుందరిని కోసుకోమని చెప్పండి. ఊరికే వాడిపోతే మనకేమి లాభం? ఇక్కడ నాకు తోచటంలేదు. మా చెల్లెళ్లు కులాసాగా ఉన్నారు. మీరు సినిమాలకి ఎక్కువగా పోయి నిద్ర చెడగొట్టుకోవద్దు. అసలే మీది జబ్బు శరీరం.

ఇంతే సంగతులు,

చిత్తగించవలెను

మీ జానకి.

పాలమనిషికి బాగాలు పోసు పోయిన నెలకు యివ్వవలసింది రెండు రూపాయలే.

వ॥ జా॥

* * *

గుంటూరు

ప్రియమైన జానకికి—

నీ ఉత్తరం చేరింది. అత్తగారికి పథ్యం పెట్టినట్లు రాశావు. చాలా సంతోషం. నీవు అనుకున్నంతగా హోటలు భోజనం అసహ్యంగా లేదు. బ్రాడీపేట 'శంకరవిలాస్'లో భోజనం చేస్తున్నాను. రోజు కొక ఇంగ్లీషు కూర చేస్తున్నాడు. నాకు బాగానే ఉన్నది. అయినా నాలుగురోజుల భాగ్యానికి ఎక్కడో అక్కడ తింటే సరిపోతుంది. సుందరి రోజూ మనదొడ్లో పూలు కోసు కెళ్లుతున్నది. పనిమనిషి సరిగ్గా రావటం లేదు. పాలమనిషికి నీ లెక్క ప్రకారం డబ్బులిచ్చేశాను. వాటిని గురించి ఏమీ బెంగ పెట్టుకోవద్దు. ఇక్కడికి మంచి హిందీ పిక్చర్సు రావటంలేదు. నీకు తెలిసిందేగదా! తెలుగు పిక్చర్సుకి పోయి డబ్బుపెట్టి తలనొప్పి కొనితెచ్చుకోలేను. మొన్నటి ఉత్తరం మీద యింగ్లీషులో అడ్రను రాసింది నువ్వే ననుకుంటాను. తప్పులేకుండా చక్కగా రాశావు. అలా రాయటం చేర్చుకుంటుంటే అదే అలవాటవుతుంది.

ఇక ఉంటాను,

నీ

జనార్ధనరావు.

* * *

అమ్మనబ్రోలు

పూజ్యులైన భర్తగారికి.

జానకి అనేక నమస్కారములు.

యిచ్చట అంతా క్షేమము, మీ క్షేమము తెలుపగోర్తాను. అమ్మకి పూర్తిగా స్వస్థత చిక్కినది. నేను పదిపదిహేను రోజుల్లో బయల్దేరి వద్దామనుకుంటున్నాను. ఇక్కడ బొత్తిగా పొద్దుపోవటం లేదు. నాకు చెల్లెళ్లతో గవ్వలాట్టం తప్ప చేయగలపని కూడా కనబడటంలేదు. రోజూ పాలు ఎన్ని పోయించుకుంటున్నారు? కాఫీ కాచుకుంటున్నారా లేక బజారు చివర ఉన్న అయ్యరు హోటలువాడికి ముడుపు చెల్లిస్తున్నారా? మీది అసలే జబ్బు శరీరమని ప్రతిసారీ గుర్తు చెయ్యవలసి వస్తున్నది.

కొండముది దత్తాత్రేయశర్మ

# చూడండి మెక్లీన్సు దంతాల్ని ఎంత చక్కగా శుభ్రపరుస్తుంది!

పరిశుభ్రపరచటానికి సాధ్యంకాని చాలకఠిన సమస్యను ఈ మూడు టీ కప్పులు నిరూపిస్తున్నవి. అవే పళ్లు అనుకోండి. వాటి ముందుభాగాల్ని శుభ్రం చేయవచ్చు. వెనుక భాగాల్ని శుభ్రపరచవచ్చుకాని, ఆ పళ్ల మధ్యనున్న సందుల మాటేమిటి? అవి మామూలుపద్ధతిలో తోమటానికి అందేవి కావు. అత్యంత అపాయకరమైన విష క్రిములు అక్కడే దాగివుంటాయి. పళ్ల అందాన్ని చెక్కు చెదరకుండా కాపాడుకో దలచిన వారంతా, ఎప్పటికీ ప్రమాదకరమే అయిన 'లైపాయిడ్స్'ను గురించి తప్పక చదివి తెలిసికోవాలి.



మెక్లీన్సు మామూలుపద్ధతిని తోముటలో అందని అపాయకరమైన చోట్లకు సూటిగా చొరబడి శుభ్రపరచును.

## దంతక్షయాన్ని అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది అదే

మీ పళ్లమీద ఏర్పడిన జారుపొరలో కొన్ని కొవ్వు పదార్థములున్నవి. దీనినే 'లైపాయిడ్స్' అని దంత వైద్యులు నిరూపించి యున్నారు. దీనిని ఎంతదాగా తోమినా పోవు. ఆ పొరలోపల వెనకా అమ్లాలు తమ భయంకరమైన పనిని సాగిస్తూనే వుంటాయి. అవి మీ పళ్ల మెరుగును తినివేస్తూనే వుంటాయి. ఆ దంతక్షయను అరికట్టడానికి తొలిమెట్టు ఈ 'లైపాయిడ్స్'ను క్రమం తప్పకుండా తొలగిస్తూనే వుండడం.

'లైపాయిడ్స్'ని విశ్లేషంగా తొలగించటానికి వున్న ఒక్కటే మార్గం, వానిని కరిగించివేయడం. నోటనిండా నురగను కలిగించక బహు సున్నితముగాను, దాం సురక్షితంగా, అతి శీఘ్రంగా 'లైపాయిడ్స్'ను, సూటిగా సాధించే గుణమును మెక్లీన్స్ కలిగియున్నది. అదే దంత క్షయాన్ని అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది.

మెక్లీన్సును క్రమం తప్పక రోజుకు రెండుసార్లు ప్రతిరోజు వాడండి. మరి, జ్ఞాపకం వుంచుకొనండి. మెక్లీన్స్ ధావళ్యంగల దంతాలే ఆరోగ్యవంతమైన దంతాలు.




క్లోరోఫిల్ కలదిన్నీ లభిస్తుంది

MTY-41-TEL


# చిలుకపచ్చ సిల్కు చీర

హోటళ్లల్లో అన్నీ నూనె వస్తువులు గనుక ఎక్కువగా తినవద్దు. డబ్బుకు డబ్బూ దండగ. పైగా ఒంటికి మంచిది కాదు. దొడ్డితలుపుకు తాళం మాత్రం తప్పకుండా వేస్తుండండి. సన్నజాజిపూలు యింకా పూస్తున్నాయా? సుందరి రోజా యిష్టమొచ్చినన్ని కోసుకెళ్ళి వంకులజడ వేయించుకుంటున్నది కాబోలు!

త్వరలో జవాబు రాయవలెనని కోరిక.

ఇట్లు
మీ
ప్రియమైన జానకి.

● * *

గుంటూర్,


ప్రియమైన జానకికి,

ఈవాళ యిక్కడో చిత్రం జరిగింది. మన వీధిచివర డాబాయింటి వాళ్లమ్మాయి వసంతికి పెళ్ళి సంబంధం వచ్చిందిట. ఆ వచ్చే పెళ్ళికొడుక్కి 'చిలుక పచ్చసిల్కు చీరం'టే తగని ప్రేమట. ఈసంగతి ఎలాగో వీళ్లకి ముందే తెలిసి పెళ్ళిచూపులనాడు ఆ అమ్మాయికి చిలుక పచ్చసిల్కు చీర కట్టి చూపించాలనుకున్నారట. మన వీధిలో ఆ చీర నీదగ్గర తప్ప మరెక్కడా లేదని ఆపిల్ల మేనత్త—దాని చెల్లెలూ ఆదరాబాదరాగా పడి మనింటికొచ్చారు. ఆ చీర ఏమిటో నాకు తెలియదని ముందు తప్పించుకుందామని చూశాను. ఆ పిల్ల మేనత్త పెద్ద ఆరిందాలాగా 'మీకు తెలియకపోతే ఆడవాళ్లం మాకు తెలియదుటండీ ఆ గుడ్డలబీరువా బీగాలిట్లా పారెయ్యండి' అన్నది. ఇంకేమి మాట్లాడేది? తాళం చెవులిచ్చేశాను. ఐదు నిమిషాల్లో ఆ సిల్కుచీర తెచ్చి 'పెళ్లిచూపు లైపోగానే పంపుతాలెండి జానకి వచ్చిన తర్వాత నేను చెబుతాను కావాలంటే' అని చెప్పి తీసుకెళ్ళింది. చీర తీసుకెళ్లి వారం పైనే అయింది. ఇంతవరకూ చీర మనింటికి రాలేదు. అక్కడికీ వసంత చెల్లెల్ని పిల్చి "ఇవాళ రోజా పెళ్ళి చూపులేనా ఏమిటి? మాచీర తీసుకురమ్మ"ని గట్టిగా చెప్పాను. ఆపిల్ల 'అమ్మో! నాకు తెలీదు. ఆచీర తెస్తే మా అత్తయ్య తంతుంది.' అని జవాబిచ్చింది. వాళ్ళ అత్తయ్య కనబడితే నిలదీసి అడిగేద్దును. ఇంతవరకూ కనబడలేదు. నీవు చీరను గురించి ఏమీ బెంగ పెట్టుకోవద్దు. చీర ఎట్లా రాకపోతుందో చూస్తాను. చీర పాడైతే దాని ఖరీదు అణా పైసలతో సహా కట్టిస్తాను.

ఏ సంగతీ మళ్ళీ రాస్తాను.

నీ
జనార్దనరావు.

● * *



గోదావరి దృశ్యం

ఫోటో: పి. మనూరం

అమ్మనబ్రోలు

పూజ్యులైన భర్త గారికి

జానకి అనేక నమస్కారములు.

మీరు రాసిన రెండు పేజీల ఉత్తరం చదివి ఆశ్చర్యపోయినాను. ఇచ్చిన వస్తువు తిరిగి తెప్పించుకునే శక్తిలేనివారు ఎందుకు యివ్వాలి? దీంట్లో తప్పంతా మీదే. దాని చెయ్యి అసలే మంచిది కాదు. అది అడిగితే మాత్రం ఆడవాళ్ళు యింట్లో లేరని చెప్పక గుడ్డల బీరువా తాళంచెవులెందుకివ్వాలి? అది బీరువా అంతా కెలికి పారేసి ఉంటుంది. చేతికి అందినంత వరకూ ఒకటో రెండో గుడ్డలు చక్కబెట్టుకొని ఉంటుంది. అసలప్పుడు మీ కళ్ళెక్కడ ఉన్నాయో? నా చిలక పచ్చ సిల్కు చీరకు విషం వచ్చినా మీరే బాధ్యులు. ఒకవేళపోతే కొనివ్వక తప్పదు. అసలు మీ మెతకదనం చూసే ఎత్తుకెళ్ళిన సిల్కు చీరెను తిరిగి యివ్వటానికి దానికి బుద్ధి పుట్టటంలేదు.

అవ్వ! యీ సంగతి నలుగురికీ తెలిస్తే ఎంత నామర్దా! పని చీర పోతే పోయిందిగాని ఈ విషయం నలుగురి చెవుల్లో పడనివ్వవద్దు. నేనొచ్చి అన్ని విషయాలు చక్కబెట్టుకుంటాను. వీలైతే కొంపమ్మ పిన్ని గారితో మాత్రం యిటా అని చెప్పండి.

ఈ ఉత్తరం చదివిన వెంటనే చింపి వేయవలయును.

ఇంతే సంగతులు

ఇట్లు మీ

జానకి

* * *

గుంటూరు

ప్రియమైన జానకికి,

'మూలిగే నక్కమీద తాటికాయ పడ్డ' సామెతగా ఉంది నీ ఉత్తరం. చీరెను గురించి నేను బాధపడుతుంటే నీవు నన్ను అర్థం చేసుకోలేక పోయినావు. నీ ఉత్తరంతో అటంబాంబు పడ్డ వాడి మాదిరిగా ఫీలయ్యాను.

నిన్న సాయంత్రం శివాలయం దగ్గర మేనత్త కనిపించింది. చీర విషయం అడుగుదామనుకుంటే ఆమెకు అంగరక్షకులుగా యిద్దరు ధవళవస్త్ర కిరీటధారులున్నారు. వారేదైనా అపార్థం చేసుకుంటారేమో నని అప్పటికి ఒదిలేశాను.

ఇవ్వాళ ఉదయం (నేనీ ఉత్తరం ఆఫీసులో కూర్చుని 11 గంటలకు రాస్తున్నాను) వసంత చెల్లెలు (జానకి ఊరినుంచి వచ్చిందేమో మా అత్తయ్య చూసి రమ్మన్నదండీ అని వచ్చింది. 'అది యింకా రాలేదు గాని మా చీర ఎందుకు తేలేదు?' అని అడిగాను. ఆపిల్ల నగరూ బెగురూ లేకుండా ఎకసక్కెంగా నవ్వేసి తుర్రున పారిపోయింది.

ప్రస్తుతం పరిస్థితి యిట్లా ఉన్నది. కొద్ది కాలంలో చీర లభించే లక్షణాలు కనబడుతున్నాయ్.

# ★ చిలుకపచ్చ సిల్కు చీర ★

ఏమైనా నేను ఆశావాదిని. వివరాలు మరో ఉత్తరంలో రాస్తాను.

నీ

జనార్దనరావు.

* * *

అమ్మనబ్రోలు

పూజ్యులైనభర్తగారికి.

జానకి అనేక నమస్కారాలు.

మీ ఉత్తరము చూచి చాలా గాభరా పడినాను. పోయినవస్తువేదో ఎట్లాగూ పోయింది గదా! యింకా వాళ్ళతో మీరు మాట్లాడట మెందుకు? అది ఎంతకయినా తెగించేరకం. ఆ సిల్కు చీరకు ఎప్పుడో నీళ్లు వదులుకున్నాను. మీకు అది కనబడ్డా దానితో మాట్లాడవద్దు. అసలు దాన్ని గురించి గానీ, చీరను గురించి గానీ ఆలోచించవద్దు. ఇంకోవారం రోజులలో నేను వచ్చి ఎట్లాగూ దానిపని పడతాను. ఈలోగా ఏమీ లేనట్టే మామూలుగా ఉండండి. పోనీ రెండురోజులు శెలవు పెట్టి యిక్కడికి రాకూడదా? ఎప్పుడూ ఉండే ఆఫీసు పనేగదా! అదేమైనా తిరుగుతుందా? పెరుగుతుందా?

సన్న జాజిపూలు సుందరిని తప్ప ఎవరినీ కోసుకోనివ్వవద్దు.

ఇక్కడ అంతా క్షేమము.

ఇంతేసంగతులు
మీ ప్రియమైన
వల్లూరి జానకి.

* * *

ప్రియమైన జానకికి—

గుంటూరు

ఇప్పట నేను కులాసాగానే ఉన్నాను- చీరెనుగురించి ఆలోచించటం మానుకున్నాను. నిన్న మాతమ్ముడు శర్మ వాల్తేరు నుంచి ఉత్తరం రాశాడు. రెండు రోజుల్లో బయల్దేరి గుంటూరు వస్తున్నానని, పది రోజులు యిక్కడ ఉంటానని, నాతో ఏదో ముఖ్యవిషయం మాటాడాలని కూడా రాశాడు. వాడు రాకరాక వస్తున్నాడు. నీవు యింటో లేకపోతే హోటలుకూడు ఇక్కడా వాడికి తప్పదు: కనుక వీలుచూచుకుని నీవు యిక్కడికి వెంటనే వచ్చెయ్యి, మామగారితో ఈసంగతి చెప్పు.

రేపే రావటానికి ప్రయత్నించు.

మీ అందరి క్షేమములు తెలియజేయ గోర్తాను—

నీ

జనార్దనరావు.

* * *

అమ్మనబ్రోలు,

పూజ్యులైన భర్తగారికి నమస్కారములు,

నేను నిన్న బయల్దేరుదామనుకుంటుండగా మా అమ్మకు తిరిగి జ్వరంతగిలినది. ఇవ్వాళా రేపూ చూపి బయల్దేరమని నాన్న ఒకటే గోల చేస్తున్నాడు. అందువల్ల మరి దిని ఇంకో నాలుగు రోజులు ఎక్కువగా ఉండేటట్టు చూడండి. తప్పకుండా రెండు రోజుల్లో వస్తాను.

మీ,
జానకి.

* * *

గుంటూరు,

ప్రియమైన జానకికి—

నీ "చిలుక పచ్చసిల్కు చీరె" గర్తపురి ప్రణయ చరిత్రలో క్రొత్తి పుటలు లిఖించటానికి దోహదం చేసింది. శర్మ నిన్న ఎక్సుప్రెస్‌లో వచ్చాడు. నీ సిల్కు చీరె కథ సంగ్రహంగా రాస్తున్నాను:

వసంతకి పెళ్ళి సంబంధం వచ్చిందని మన సిల్కు చీర తీసుకెళ్ళిన వాడు పెళ్ళికొడుకు ఎందుచేతో రాలేదుట. ఆ మరువారంలో వస్తాడని జాబు వచ్చిందట. అందువల్ల ఈలోగా చీరెయిచ్చి మళ్ళీ తీసుకెళ్ళి మళ్ళీ తిరిగి తెచ్చి యివ్వటం లేనిక నే ఉద్దేశ్యంతో చీరెను వాళ్ళింట్లోనే ఉంచారట. అసలు అమితాశ్చర్యకరమైన విషయమేమిటంటే వసంతను చూడవచ్చిన పెళ్ళికొడుకు మన శర్మేను. వసంతి అన్నయ్య మోహన్‌రావుకూడా వీడితో బాటు వాల్తేరులో యఫ్. యల్. చదువుతున్నాడు. పైగా యిద్దరూ రూంమేట్సు. మన వాడేదో కథలు గిలుకుతుంటాడుగా! వాడి ప్రతి కథలోనూ కథానాయికను చిలుక పచ్చసిల్కు చీరె తప్ప మరోటి కట్టనివ్వడటగా! ఆ కథలేవో నీవే చదివుంటావు! నాకు ఆ గోలే పట్టదాయె, చిలుక పచ్చ సిల్కు చీరంటే మనవాడికి వల్లమాలిన ప్రేమని మోహన్‌రావు కనిపెట్టాడుట. వసంత ఇంటర్ లో పార్ట్ తీతిప్పినా దాని గ్రూపులో "స్పెషల్ తెలుగు" తీసుకుందిట. అది వాళ్ళన్నయ్యకి రాసే ఉత్తరాల నిండా కవిత్వం గికి వదిలి పెట్టేదిట. సరే! ఒకటి రెండు ఉత్తరాలు మనవాడి కంటబడ్డాయి. దాంతో మనవాడికి ఆ అమ్మాయి మీద "ప్రబంధ ప్రేమ" పుట్టుకొచ్చింది మోహన్ రావు సమయం కనిపెట్టి మనవాడిని పిల్లని చూడటానికి ఒప్పించి ఇంటికో జాబు రాశాడుట. వచ్చే వరుడికి చిలుక పచ్చ సిల్కు చీరంటే తగని ప్రేమని, వసంతని పెళ్ళి చూపుల నాడు ఆ చీర కట్టుకోమని, శర్మ నా తమ్ముడని కూడా మోహన్ రాశాడట. అయినా శర్మకు తెలియకుండా మన ఎదుట బయట పెట్టట మెందుకులే అని ఊరుకున్నదిట "మేనత్త". కాని అనుకున్న ప్రకారం ఆనాడు రాలేక పోయారు శర్మా, మోహన్. కొన్ని ముఖ్యమైన క్లాసులున్నందువల్ల రావటానికి వీలు లేకపోయింది. వచ్చేవారం చివరలో వస్తామని మోహన్ జాబురాశాడుట. శర్మ అకస్మాత్తుగా వచ్చి పెండ్లి నిశ్చయం చేసుకుని మనల్ని ఆశ్చర్యపర్చుదామని ఈ విషయం బయటికి పొక్కనివ్వ వద్దన్నాడుట. ఈలోగా నీవు వచ్చావేమో చీర పంపుదామని కబురుచేస్తే నీవు యింకా రాలేదని తెలిసింది. ఈ నాలుగు రోజుల్లో మళ్ళీ చీర తిప్పియివ్వటమెందుకులే అనుకుని వాళ్ళింట్లోనే ఉంచారుట. ఇది జరిగినకథ.

సరే శర్మ మన యింట్లోనే దిగాడు. సంగతంతా చెప్పి వసంతను చూడటానికి నీవు లేనందుకు ఎంతో నొచ్చుకున్నాడు. శర్మను మించిన మాటకారి మోహన్. వాళ్ళింట్లో కూర్చున్న ఆకాసేపు ఒకటే గోల. మనవాడు ఏదో కాబోయే ఇంటల్లుడు గదూ! కాస్త మానం పాటించాడులే. నేనెప్పుడూ వసంతని అంత పరీక్షగా చూడలేదు. గాని చూస్తే నమ్మవు. ఆ చిలుకపచ్చ సిల్కుచీరెలో సాక్షాత్తు లక్ష్మీదేవిలాగా వెలిగిపోయిందంటే నమ్మ. కట్నం కానుకలూ వద్దని, వారిస్తామన్న ఐదువేలూ 'బహుమతి'గా పుచ్చుకుంటానన్నాడు. కాబోయే అడ్వొకేటు గదూ!

'ఒరేయ్! పిల్లని చూశావా? చిలుకపచ్చ సిల్కుచీరెనే చూస్తూ కూర్చున్నావురా?' అని అడిగాడు మన 'బాలు'.

"మైగాడ్! చిలుకపచ్చ సిల్కుచీరంటే అదిట్రా. నేనింతవరకూ ఎక్కడా చూసిన పాపాన పోలేదు. ఏదో ఊహించుకుని కథల్లో వాడుతున్నాగాని!" అని శర్మ తేల్చేశాడు... మేమిద్దరం నోళ్లు తెరిచాము.


కలవరపడు స్త్రీలకు



"కుమారి"(మాత్రలు) మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅవసరం

వెల (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3. Pauliappan st, Seven wells
Madras-1.

# ★ చిలుకపచ్చ సిల్కు చీర ★

"మూడగ్గరంటే అన్నావు గాని... మోహన్ దగ్గర అనేవు! నీ భావనాశక్తిని బజారు పాలు చేస్తాడు" అని బాలుగాడు సలహా యిచ్చాడు.

ఇంతకూ నీ చిలుకపచ్చ సిల్కు చీరకే ఈ 'క్రెడిట్' అంతా పోతుంది—పెళ్ళి చేసుకోనని పంతంపట్టిన శర్మను పెళ్ళికి ఒప్పించేసింది, 'చిలకపచ్చ సిల్కు చీర' అని ఇక్కడ అందరి అభిప్రాయమూ.

ఇక ముహూర్తాలు పెట్టుకోటమే తరువాయి. అత్తగారికి ప్రస్తుతం ఎట్లా ఉన్నది? నీవు త్వరపడి రానక్కరలేదు. శర్మ రెండు రోజుల్లో వాల్తేరు వెళ్ళిపోతానంటున్నాడు. వాడి పెళ్ళిలో నీకొక చిలుకపచ్చ సిల్కు చీర ప్రెజెంటు చేస్తాడుట. ఇక ఉంటాను.

నీ
జనార్దనరావు.

P.S: నీ చీర నిన్న సాయంత్రమే మన యింటికి చేరింది. కనుక నీవు నిశ్చింతగా నిదపోవచ్చు.

* * *

అమ్మనబ్రోలు

పూజ్యులైన భర్తగారికి—
జానకి అనేక నమస్కారములు.

మీరు రాసిన అంతపెద్ద 'కథ' నవ్వు తెప్పిస్తున్నది. ఇదంతా చూస్తే ఏదో 'కథ'గా కనబడుతున్నది గాని జరిగిన విషయం మాదిరిగా లేదని నాకు అనిపిస్తున్నది కొంప దీసి 'సిల్కు చీర' ను గురించి మనిద్దరిమధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాల విషయం మరిదికి చెప్పతారేమో! అతను ఏమాత్రం సందు దొరికినా ఈ విషయమంతా ఒక 'కథ'గా రాసి ఏ పత్రికకో పంపుతాడు. అప్పుడు నలుగురికీ తెలిస్తే నవ్వుతారు—పైగా నా ఉత్తరాల్లో వసంత మేనత్తను గురించి చాలా కటువుగా రాశాను. వాళ్ళకి ఈ సంగతి తెలిస్తే రేపు బాగుండదు. తన పెళ్ళిలో నాకు ఓ 'చిలుకపచ్చ సిల్కు చీర' కొని పెడతానని మరిది అన్నాడని రాశారు. ఎంత మాత్రం మాట నిలుపుకుంటాడో చూస్తాను గా! అమ్మకి కులాసా చిక్కింది. నేను ఈ వారంలో తప్పక వచ్చేస్తున్నాను. మరిదిని వెళ్ళనివ్వవద్దు. ఆటలు పట్టించటానికి యింతకన్నా నాకు సమయం దొరకదు—యింత గ్రంథం నడిపిన పెద్దమనిషిని ఒదల కూడదు.

మన ఉత్తరాలు మాత్రం బయటపడకుండా జాగ్రత్త వహించండి. శర్మకు తెలిస్తేమాత్రం ఊరుకోడు. ఇంతకీ వసంత అదృష్టవంతురాలు. దానికి అనుకూలుడూ, చదువూ, అందం, ఆస్తీ, ఉన్నవాడు భర్తగా దొరికాడు. ఇక్కడ మా చెల్లెళ్లు కులాసాగా ఉన్నారు—

ఇంతే సంగతులు
మీ జానకి— ★


దేశ ప్రజలలో
నూటికి 98.34 మంది లోధ్ర
సంగతి విన్నారు

LODHRA




+○○○○○○○○○○
—○◦

వాడినవారిలో నూటికి 58.06 మంది అన్నదిది.

★ "చాలా మంచిది"
★ "బహు దొడ్డది"
★ "మంచి గుణమిస్తుంది"
★ పూర్తిగా సంతృప్తికరమైనది"

స్త్రీలకు వరప్రసాదం లోధ్ర

కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-14

Grant Ms/KK/

ఆంధ్ర రాష్ట్రమునకు ఏజెంట్లు:
సీతారామ్ జనరల్ స్టోర్సు, మెయిన్ రోడ్, విజయవాడ.